31న చలో కలెక్టరేట్

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ నాయకులు

తొర్రూరు, జూలై 23 : ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల అమలు కోసం ఈ నెల 31న తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట జిల్లా సమితి పిలుపు మేరకు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొత్త రేషన్ కార్డులు, పింఛన్ పెంపు, రుణమాఫీ, పోడు భూములు, ఇందిరమ్మ ఇండ్లు హామీలను త్వరగా నెరవేర్చాలన్నారు.

తొర్రూరు పట్టణంలో నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇండ్లను పేదలకు ఇవ్వాలని. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాలన్నారు. సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్‌కుమార్, వ్యవసాయ కార్మిక జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్, పట్టణ నాయకులు ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి యాకయ్య, భిక్షపతి, వెంకన్న పాల్గొన్నారు.

సీహెచ్‌సీలో కుళ్లిన కూరగాయలు

కాంట్రాక్టర్‌పై ఆర్డీవో ఆగ్రహం

గార్ల సీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న ఆర్డీవో అలివేలు

గార్ల, జూలై 23 : గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను మంగళవారం ఆర్డీవో అలివేలు సందర్శించారు. ఈ క్రమంలో రోగులకు భోజనం వండే వంట రూమ్‌లో కుళ్లిన దోసకాయలు, టమాటాలు, బీరకాయలను చూసి సంబంధిత కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశా రు. అనంతరం రోగులతో మాట్లాడారు. 30 పడకల దవాఖానలో ఒ క్కరే వైద్యుడు ఉన్నారని, మందు లు కూడా సరిగా ఇవ్వడం లేదని, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండడం లేదని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సీహెచ్‌సీలో వసతులు కల్పించాలని, వైద్యులను నియమించాలని సీపీఎం నాయకులు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారర్ రవీందర్, ఎంపీవో రజిని, పంచాయతీ కార్యదర్శి కిషన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

మనోజ్ (ఫైల్)

డోర్నకల్, జూలై 23 : హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని తోడేళ్లగూడెం గ్రామానికి చెందిన గొలుసు మనో జ్ (23) హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 18న ఇంటికి వచ్చిన మనోజ్ 19న ఖమ్మం జిల్లాకే వెళ్లి బుల్లెట్ బైక్ కొన్నాడు. ఉద్యోగం నిమిత్తం తిరిగి హైదరాబాద్‌కు వెళ్లాడు. మంగళవారం ఉద్యోగానికి వెళ్లి తిరిగి బైక్‌పై తన స్నేహితుడు కేసముద్రం మండలం బెరువాడ గ్రామానికి చెందిన రాజుతో కలిసి వస్తుండగా మియాపూర్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మనోజ్, రాజు ఇద్దరూ మృతి చెందారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మనోజ్‌కు తల్లి, ఇద్దరు అక్కలున్నారు.

అనాథ బాలికకు చేయూత

మహబూబాబాద్ రూరల్, జూలై 23 : కురవి మండల కేంద్రానికి చెందిన మానస ఇటీవల తల్లిదండ్రులు కోల్పోయి అనాథగా మారింది. టీయూడబ్ల్యూజే ఐజేయూ సంఘం బాధ్యులు దాతల నుంచి రూ.లక్ష 37వేలు సేకరించి ఆమె పేర ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. బాండ్‌ను మంగళవారం ఎస్సీ చేతులమీదుగా ఆ బాలికకు అందజేశారు.

ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నగేశ్

కుర్ల నగేశ్

కేసముద్రం, జూలై 23: ఫొటో, వీడియో గ్రాఫర్స్ మండల అధ్యక్షుడిగా కుర్ల నగేశ్ ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. కోశాధికారిగా బొల్లు సంపత్, ప్రధాన కార్యదర్శిగా చందు దామోదర్, ఉపాధ్యక్షుడిగా ఎండీ రజాక్‌ను ఎన్నుకున్నారు.

పడమటిగూడెంలో వైద్యశిబిరం

నర్సింహులపేట , జూలై 23: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ వాణి సూచించారు. మంగళవారం మండలంలోని పడమటిగూడెంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో 80మందికి వైద్య పరీక్షలు చేశారు. జ్వర బాధితులకు మందులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం శోభ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఇంటి నంబర్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 23 : పట్టణంలోని నిరుపేదలకు ఇంటి నంబర్లు, రేషన్‌కార్డులు వెంటనే ఇవ్వాలని సీపీఐ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేయాలన్నారు. శంకర్, వెంకన్న, హర్షవర్ధన్, రమేశ్, సతీశ్, నాగార్జున పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **G.RAVEENDHAR** (Old Name). **S/o. VENKAIAH,** R/o. H.No. 22-8-52, Doctors Colony, Phase - II, Warangal -506002, T.S., That have changed my name as **GATLA RAVINDER** (New Name), **S/o. VENKAIAH.** NTW-0407

CHANGE OF NAME

★I, **NIMMANI SANTOSH, S/o. SRIHARI,** R/o. H.No. 19-10-207, Shambunipet, Rangashaipet, Warangal Dist.- 506002, T.S., Have changed my name as **NIMMANI SANTHOSH, S/o. SRIHARI.** NTW-00

★I, **CHAKRAVARTHULA AVINASH, S/o. CHAKRAVARTHULA VENUGOPAL CHARY** (Old Name), R/o. Jaggannapet (v), Mulugu(mdl) & Dist.-506343, T.S., Have changed my name as **CHAKRAVARTHULA AVINASH, S/o. CHAKRAVARTHULA VENUGOPALA CHARY** (New Name). NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదంచు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

బీటలు వారిన బ్రహ్మంగారి గుడి గోడ

బ్రహ్మంగారి గుడికి బీటలు

కేసముద్రం, జూలై 23 : మండలంలోని ఉప్పరపల్లి రోడ్డులో ఉన్న బ్రహ్మంగారి గుడి గోడకు బీటలు ఏర్పడ్డాయి. గుడి వెనుక భాగంలో ఉన్న గోడకు బీటలు రావడంతో ఎస్సై మురళీధర్‌రాజ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పరిశీలించారు. చాలా యేండ్ల క్రితం నిర్మించిన గుడి కావడం, ఐదు రోజులుగా వర్షం కురుస్తుండడంతో గోడ కూలి ఉంటుందని భావిస్తున్నారు.

మొక్కలతోనే మనుగడ

డోర్నకల్, జూలై 23: మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం అన్నారు. మంగళవారం డోర్నకల్ జడ్పీ హెచ్ఎస్ ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సురేందర్ కుమార్ జైన్, హెచ్ఎం నర్సింహారావు, ఉపాధ్యాయులు కమల పాల్గొన్నారు.

నవోదయకు ఎంపిక

కేసముద్రం, జూలై 23: మండలంలోని శ్రీ వివేకవర్ధని పాఠశాలకు చెందిన ఏశబోయిన శివచైతన్య నవోదయ సీటు సాధించినట్లు కరస్పాండెంట్ యాకాంతంగౌడ్ మంగళవారం తెలిపారు. మామునూరు నవోదయ విద్యాలయంలో 9వ తరగతిలో ప్రవేశం కోసం ఇటీవల నిర్వహించిన పరీక్షలో శివ చైతన్య ప్రతిభ కనబరిచారు. శివచైతన్యను ప్రిన్సిపాల్ నరేశ్, ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, వాసు అభినందించారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

డోర్నకల్ పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

డోర్నకల్, జూలై 23 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీబీవీ, అంగన్‌వాడీ కేంద్రం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పీహెచ్‌సీ పరిధిలోని 13 సబ్ సెంటర్ల ఆరోగ్య కార్యకర్తలు, మండల వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే చేసి విషజ్వరాలు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తగిన మందులు సిద్ధంగా ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. గ్రామాల వారీగా అందిస్తున్న వైద్య సేవల వివరాల నివేదికను ప్రతి రోజూ సమర్పించాలన్నారు. కేజీబీవీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరీక్షించాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులు వెంటనే నమోదు చేయాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో వైద్యాధికారులతో వానకాలం యాక్షన్ ప్లాన్ అమలుపై సమీక్ష నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. అవసరమున్న చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి శుక్రవారం ప్లై డే, డ్రై డే నిర్వహించాలన్నారు. చింతల తండాలో డెంగీ పాజిటివ్ వచ్చిన వారితో మాట్లాడారు. వైద్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తండాలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస రావు, తహసీల్దార్ కృష్ణవేణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సద్విజ, ఎంపీవో మున్వర్ భేగ్, డీటీ వీరన్న, సీహెచ్‌వో వీరాబాబు, పంచాయతీ కార్యదర్శి లోకేశ్, హెల్త్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి : డీఈవో

కేసముద్రం, జూలై 23 : ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డీఈవో రామారావు సూచించారు. మండలంలోని కల్వల ప్రభుత్వ పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఆయన వెంట నెల్లికుదురు, మహబూబాబాద్ ఎంఈవోలు గుగులోత్ రాము, పూల్ చందు, ఇన్‌చార్జి హెచ్ఎం సదానందం, పీఎస్ హెచ్ఎం కళ్లెం వీరారెడ్డి, ఉపాధ్యాయులు బాలాషారెడ్డి, రాగి భిక్షపతి, మార్గం శ్రీనివాస్, కొప్పుల శంకర్, గోపి, హరికృష్ణ, మోహన కృష్ణ, శ్రీదేవి, సునీల్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ షేక్ ఖాదర్ ఉన్నారు.

'దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలి'

మహబూబాబాద్ రూరల్, జూలై 23 : దివ్యాంగుల మనోభావాలను కించపరిచేలా ఐఏఎస్ అధికారి స్మితాసబర్వాల్ మాట్లాడటం సరికాదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య అన్నారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి టౌన్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ.. దివ్యాంగులకు రిజర్వేషన్లు ఎందుకు.. తీసి వేయాలని స్మితాసబర్వాల్ అనడం బాధాకరమన్నారు. తమ చట్టబద్ధమైన హక్కులను భంగం కలిగించేలా ఐఏఎస్ అధికారి మాట్లాడడం ఎంతవరకు న్యాయమన్నారు. వెంటనే దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చెలగోల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పచ్చని చెట్ల నరికివేత

ఎంపీడీవో కార్యాలయం ముందు నరికిన చెట్టు

నర్సింహులపేట, జూలై 23 : వన మహోత్సవం పేరుతో ఓ పక్క ప్రభుత్వం మొక్కలు నాటుతుంటే.. మరోపక్క కొందరు కరెంటు తీగలు కొమ్మలకు తగులుతున్నాయని పచ్చని చెట్లను నరికేస్తున్నారు. మండ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి ఎదురుగా నర్సింహులపేట నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారి పక్కన షాపుల ఎదుట గతంలో నాటిన మొక్కలు ప్రస్తుతం పెరిగి పెద్దవయ్యాయి. వాటి కొమ్మలు కరెంటు వైర్లకు తగులుతున్నాయన్న కారణంలో ఏకంగా చెట్లనే నరికేశారు. నీడనిచ్చే చెట్లను నరకడంతో మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్యదర్శిగా వెంకన్నను నియమించొద్దు

దంతాలపల్లి, జూలై 23: అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పంచాయతీ కార్యదర్శి వెంకన్నను దంతాలపల్లి పంచాయతీ కార్యదర్శిగా నియమించొద్దని గ్రామస్తులు మంగళవారం ఎంపీడీవో వివేక్ రామ్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన వెంకన్నపై నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణలు ఉన్నాయని, అలాంటి వ్యక్తిని దంతాలపల్లి పంచాయతీ కార్యదర్శిగా నియమించొద్దని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాకన్న, మాజీ సర్పంచ్ సుస్మితారవీందర్, పొన్నోటి బాలాజీ, రవి, కృష్ణయ్య, సంపత్, వాసు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలి

తొర్రూరు, జూలై 23 : ఐదేళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ ఏసీడీపీవో ఇందిరమ్మ సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మాటేడు గ్రామంలో అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బొంతుపల్లిలో అంగన్‌వాడీ సెంటర్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ స్కూల్ యూనిఫాంను పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ సునీత, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రాయల చంద్రశేఖర్‌కు నివాళి

కురవి, జూలై 23 : జూలై 16న ఖమ్మంలో జరిగిన రైలు ప్రమాదంలో మృతిచెందిన సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ కేంద్ర నాయకుడు చంద్రశేఖర్ పోరాట యోధుడని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్‌తో పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రయోజనం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సంయుక్త మండలాల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, నాయకులు జక్కుల యాకయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దంతాలపల్లి, జూలై 23 : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మండలంలోని మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన లక్ష్మణ్‌రావు బైక్‌పై అబేంద్కర్ సెంటర్ నుంచి పోలీస్టేషన్ వైపు వెళ్తుండగా వరంగల్–ఖమ్మం రహదారిపై తహసీల్దార్ కార్యాలయం సమీపంలో మరో బైక్ ఎదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మణ్‌రావుకు గాయాలు కాగా, స్థానికులు దవాఖానకు తరలించారు.

కొత్త పింఛన్లు మంజూరు చేయాలి

చిన్నగూడూరు, (మరిపెడ)జూలై 23 : అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేయాలని సీపీఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం తహసీల్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అబ్దుల్ రషీద్, నాయకులు యాకన్న, దయాకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి

ర్యాలీ తీస్తున్న సీపీఐ నాయకులు

కురవి, జూలై 23 : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సీపీఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టారు. సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన వారికి తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో అనేక సంక్షేమ పథకాలకు కుటుంబాలు దూరమవుతున్నాయన్నారు. ఎలాంటి షరతులు లేకుండా అర్హులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోగుల శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేశ్, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, వీరన్న, బూర్గుల కృష్ణ, పద్మావతి, జానకి, కందుల మల్లమ్మ, రాధా పాల్గొన్నారు.

'లక్ష్మీ మృతి ప్రజాఉద్యమాలకు తీరనిలోటు'

కురవి, జూలై 23 : మహిళా సంఘం జిల్లా నాయకురాలు, సీపీఎం కురవి మండల కమిటీ సభ్యురాలు చెల్లగొల్ల లక్ష్మీ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలే ఇందుకు నిదర్శనమని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం నేరడ గ్రామంలో కరెంట్‌షాక్‌తో మృతి చెందిన లక్ష్మీ అంత్యక్రియలు మంగళవారం గ్రామంలో జరిగాయి. మండలంలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు, కూలీలు, సీపీఎం శ్రేణులు తరలివచ్చి నివాళులర్పించారు. గ్రామ కార్యదర్శి జంగం ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం లక్ష్మీ ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర పోషించిందన్నారు. ఈ సభలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్‌బాబు, గొర్లు, మేకల పెంపకందారుల రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న, ఆకుల రాజు, గుణగంటి రాజన్న, అల్వాల వీరయ్య, మండల కార్యదర్శి మలేడి కోటయ్య, బీఆర్ఎస్ నాయకుడు తేళ్ల శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు మాలోత్ కిషన్‌నాయక్, నాగేశ్వరరావు, యాదగిరి పాల్గొన్నారు.

యశ్వంత్‌కు గవర్నర్ అభినందనలు

చిన్నగూడూరు (మరిపెడ), జూలై 23 : పర్వతారోహకుడిగా మంచి గుర్తింపు సాధించిన మరిపెడ మండలం భూక్యాతండా చెందిన యశ్వంత్ మంగళవారం మిజోరాం గవర్నర్ హరిబాబు, డీజీపీ అనిల్‌శర్మాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరు యశ్వంతను అభినందించారు. జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలన్నారు.

ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి : డీఈవో

మహబూబాబాద్ రూరల్, జూలై 23 : జిల్లాలోని పాఠశాలల్లో అవసరం మేరకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాలతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సబ్జెక్ట్‌ల వారీగా టీచర్లు లేని పాఠశాలలకు మొదట ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విద్యార్థుల సంఖ్య, సెక్షన్, ఉపాధ్యాయుల మెథడాలజీ వారీగా అవసరం మేరకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేలా ప్లాన్ రూపొందించాలన్నారు. ఎంఈవోలు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు ఈ ప్రక్రియను కొనసాగించాలని, అన్ని సంఘాల నాయకులు సహకరించాలని కోరారు. అనంతరం 317 కింద అప్లయ్ చేసిన ఉపాధ్యాయుల స్పౌజ్, మ్యూచువల్, మెడికల్ సర్టిఫికెట్లను డీఈవో పరిశీలించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'బదిలీలు, పదోన్నతుల్లో అక్రమాలను సరిచేయాలి'

మహబూబాబాద్ రూరల్, జూలై 23 : బదిలీలు, పదోన్నతుల్లో జరిగిన అక్రమాలను వెంటనే సరిచేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం డీఈవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అక్రమంగా విధులు నిర్వర్తిస్తున్న సమ్మెట సతీశ్ డిప్యుటేషన్‌ను రద్దు చేసి తిరిగి పాఠశాలకు పంపించాలని పలుమార్లు చెప్పినా పంపడం లేదన్నారు. డీఈవో కార్యాలయం నుంచి ఎస్జీటీ ఉపాధ్యాయుడు సతీశ్‌ను వెంటనే స్కూల్‌కు పంపాలన్నారు. పెద్దవంగర మండలంలో బదిలీలు సరైన పద్ధతిలో చేయలేదన్నారు. అక్రమాలను సరిచేయకుంటే ధర్నా నిర్వహిస్తామన్నారు. జిల్లా అధ్యక్షుడు ము రళీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ రూరల్, జూలై 23 : పేకాట స్థావరాలపై టౌన్ పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. టౌన్ ఎస్సై విజయ్ కథనం ప్రకారం.. పట్టణంలోని పెరక భవనం సమీపంలో ఉన్న ఓ ఇంట్లో పేకాడుతున్నారనే సమాచారం మేరకు టౌన్ పోలీసులు దాడి చేశారు. పట్టణానికి చెందిన ఏడుగురు పట్టుబడడంతో వారిపై కేసు నమోదు చేసి, రూ.38 వేల నగదు, రెండు బైక్‌లు, ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురిలో ఒకరు పరారీలో ఉన్నారు.

చిల్కోడు గ్రామంలో ఆరుగురు

డోర్నకల్ : మండలంలోని చిల్కోడు గ్రామంలో పేకాడుతున్న ఆరుగురిని మంగళవారం డోర్నకల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. చిల్కోడు గ్రామంలో ఓ ఇంట్లో సురేశ్, రవి, వరదయ్య, బుచ్చయ్య, ప్రవీణ్ కుమార్, ప్రవేశ్ పేకాడుతుండగా అదుపులోకి తీసుకొని మూడు బైక్‌లు, ఆరు సెల్‌ఫోన్లు, రూ.15,800 నగదును స్వాధీనం చేసుకున్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై దృష్టి సారించాలి

చిన్నగూడూరు (మరిపెడ),జూలై 23 : సీజనల్ వ్యాధుల నివారణపై స్థానిక అధికారులు, సిబ్బంది దృష్టి సారించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన సేవలు అందుతున్నాయని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రవికుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కురవి, జూలై 23 : కురవి ఆశ్రమ పాఠశాలలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సర్వే నిర్వహించారు. ఇరుకు గదిలో విద్యార్థులు నిద్రిస్తున్నారని, ఆశ్రమ పాఠశాల నూతన భవనం పనులను పూర్తి చేసి చేసి విద్యార్థులకు అప్పగించాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా నాయకుడు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. లేకపోతే గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షుడు బానోత్ దేవానాయక్, ప్రజా సంఘం నాయకులు కట్ల కృష్ణయ్య, రాజా పాల్గొన్నారు.

ఎస్సీని కలిసిన ఎస్సైలు

ఎస్పీతో ఎస్సై రమేశ్‌బాబు

మహబూబాబాద్ రూరల్ : ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన నెల్లికుదురు ఎస్సై రమేశ్‌బాబు, కేసముద్రం ఎస్సై మురళీధర్ ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సమాజ సేవలో ముందుకు సాగాలి

వాసవీ క్లబ్ గవర్నర్ సాంబమూర్తి

అయ్యప్పస్వామి ఆల